# ప్రమోషన్ ఒప్పందం ద్వారా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఐక్యవేదిక సాధించిన ఘన విజయాలు

| | ఎన్ఎఫ్‌టిఇ-ఎఫ్ఎన్‌టిఓలు గతంలో కుదుర్చుకున్న ఓటిబిపి/బిసిఆర్ ప్రమోషన్ పాలసీ | బిఎస్ఎన్ఎల్ ఇయు ఐక్యవేదిక ఇప్పుడు 30.10.2008న సంతకం చేసిన ప్రమోషన్ ఒప్పందం |
|---|---|---|
| 1. | **డిమాండ్:** రెండు ప్రమోషన్లు. 1983లో సాధించినది ఓటిబిపి (ఒక్క ప్రమోషన్ మాత్రమే.) ఆ తరువాత 7 సంవత్సరాలకు గాని రెండవ ప్రమోషన్ ఆర్డర్సు రాలేదు. ఈ విధంగా వీరు మొదట సాధించింది డిమాండ్‌లో 50 శాతమే. | **డిమాండ్:** ఐదు ప్రమోషన్లు. సాధించింది 4 ప్రమోషన్లు. (డిమాండ్‌లో 80 శాతం.) |
| 2. | ఓటిబిపి ప్రమోషన్ ఒప్పందం కుదిరిన తేది 30.11.1983 నుండి మాత్రమే ఓటిబిపి విధానం అమలులోకి వచ్చింది. 30.11.1983 కి ముందు రిటైరైన వారిలో ఒక్కరికి కూడా ఇది వర్తించలేదు. | ఒప్పందం జరిగింది 30.10.2008న. కానీ 1.4.2008 నాటికి సర్వీసులో ఉన్నవారందరికీ, అనగా 31.3.2008 తరువాత రిటైరైన వారితో సహా, ఇది వర్తిస్తుంది. |
| 3. | ఓటిబిపి ప్రమోషన్ ఒప్పందం జరిగిన 30.11.1983 నుండి మాత్రమే ఉద్యోగులకు అమలులోకి వచ్చింది. అంతకు ముందు ఎవరికీ దీని వలన ప్రయోజనం లభించలేదు. | ఒప్పందం జరిగింది 30.10.2008న. కానీ 1.10.2000 నుండి 30.9.2004 వరకు ఏ ప్రమోషనూ రానివారికి (డిఓటి రిక్రూటీస్‌కు) 1.10.2004న ప్రమోషన్ లభిస్తుంది. ఈ విధంగా ఒప్పందం తేదీకి 4 సంవత్సరాలు ముందు నుండే ప్రమోషన్లు వస్తాయి. |
| 4. | 30.11.1983న ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓలు సంతకం చేసిన ఓటిబిపి ఒప్పందం ప్రకారం ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు రిజర్వేషన్‌గాని, ఎటువంటి కన్సెషన్‌గానీ లేదు. ఆ తరువాత కోర్టు తీర్పు వలన రిజర్వేషన్ అమలులోకి వచ్చింది. మళ్ళీ ఆ తరువాత టైంబౌండ్ ప్రమోషన్స్‌లో రిజర్వేషన్సు ఉండ వని కోర్టు తీర్పు ఇచ్చినందున రిజర్వేషన్ విధానం రద్దయింది. | టైంబౌండ్ ప్రమోషన్ విధానం అయినందున పోస్టుల ఆధారిత రోస్టర్ రూల్సు వర్తించటం కోర్టు తీర్పువలన సాధ్యం కాలేదు. కానీ రాజ్యాంగం కల్పించిన అన్ని రక్షణలు అమలు జరుగుతాయి. ప్రమోషన్ ఎలిజి బిలిటీ స్టాండర్డ్సులో ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు రిలాక్సేషన్ ఉంటుంది. |
| 5. | ఓటిబిపి/బిసిఆర్ ప్రమోషన్స్ ఇస్తున్నందుకుగాను ఆపరేటివ్, సూపర్‌వైజర్ పోస్టుల రద్దుకు ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓ అంగీ కరించాయి. | పోస్టుల రద్దుగాని, ఇతర కార్మిక వ్యతిరేక షరతులుగానీ లేకుండా 4 ప్రమోషన్లు వచ్చే విధానాన్ని బిఎస్ఎన్ఎల్ఇయు సాధించింది. |
| 6. | ఓటిబిపి/బిసిఆర్ ప్రమోషన్ సందర్భంగా ఇంక్రిమెంటు కలిపి పే ఫిక్సేషన్ చేసే ఎఫ్ఆర్ 22(1)(ఎ)(1) విధానం రద్దయి ఇంక్రిమెంటు కలపకుండా పే ఫిక్సేషన్ విధానం ఎఫ్ఆర్ 22(1) (ఎ)(2) రూలు 1.12.1998 నుండి అమలులోకి వచ్చేందుకు ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓలు అంగీకరించి ఉద్యోగులకు భారీ నష్టం కలిగించాయి. | ప్రమోషన్ సందర్భంగా ఇంక్రిమెంటు కలిపి పే ఫిక్సేషన్ చేసే ఎఫ్ఆర్ 22(1)(ఎ)(1) విధానాన్ని ఇప్పుడు బిఎస్ఎన్ఎల్ఇయు పునరుద్ధరించింది. |
| 7. | ఓటిబిపి 16 సంవత్సరాలకు, బిసిఆర్ 26 సంవత్సరాలకు వస్తుంది. | (1) బిఎస్ఎన్ఎల్ రిక్రూటీస్‌కు ఒక ఐడిఏ స్కేలులో 8 సంత్సరాలు సర్వీసు చేసిన అనంతరం తదుపరి ఉన్నత ఐడిఏ స్కేలుకు ప్రమోషన్ వచ్చే పద్ధతి ప్రకారం గరిష్ఠంగా 4 ప్రమోషన్లు వస్తాయి.<br>(2) డిఓటి రిక్రూటీస్‌కు 1.10.2000 నుండి 30.9.2004లోగా ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి ప్రమోషన్ తేదీ రాకుంటే 1.10.2004 న తదుపరి ఉన్నత ఐడిఏ పే స్కేలుకు, ఆ తరువాత 7 సంవత్సరాలకు 1.10.2011న ఆ తదుపరి ఉన్నత స్కేలుకు, |

| | | |
|---|---|---|
| | | ఆ తదుపరి ప్రతి 8 సంవత్సరాల కొకసారి చొప్పున రెండు ప్రమోషన్లు- ఈ విధంగా గరిష్టంగా 4 ప్రమోషన్లు వస్తాయి. (3) 1.10.2000 నుండి 30.9. 2004లోగా ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి ప్రమోషన్ వచ్చినవారికి అది మొదటి ప్రమోషన్‌గా పరిగణించ బడుతుంది. వారికి ఈ ప్రమోషన్ వచ్చిన 7 సంవత్సరాల అనంతరం, ఆ తరువాత మరో 8 సంవత్సరాలకు, ఆ తరువాత మరో 8 సంవత్స రాలకు గరిష్టంగా 3 ప్రమోషన్లు వస్తాయి. |
| 8. | గ్రేడ్-4 ప్రమోషన్ రాకుండానే అత్యధికులు రిటైరవు తున్నారు. గ్రేడ్-4 ప్రమోషన్ రానివారికి ఒక ఇంక్రిమెంటు ఇచ్చేందుకు మాత్రమే ఎన్ఎఫ్‌టిఇ-ఎఫ్ఎన్ టిఓలు ఒప్పందం చేసు కొన్నాయి. కానీ ఈ ఇంక్రిమెంటు పెన్షన్‌కు కలవదు. | గ్రేడ్-4 అందరికీ వర్తిస్తుంది. అంతకు మించి మరో రెండు ప్రమోషన్స్ వచ్చే అవకాశం సాధించబడింది. |
| 9. | ఓటిబిపి ఒప్పందం జరిగిన తేదీ 30.11.1983 నుండి అంతకు ముందున్న 20% ప్రమోషన్ విధానం పూర్తిగా రద్దయింది. అదేవిధంగా 1/3 కోటా ప్రమోషన్ విధానం రద్దయింది. దీని వలన చాలామందికి నష్టం జరిగింది. | (1) ఎవరికైనా (ఈ పరిస్థితి అతి కొద్దిమందికి ఉండవచ్చు) కొత్త ప్రమోషన్ విధానం కన్నా ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి ప్రమోషన్ విధానం వలన ఎక్కువ ప్రయోజనం ఉంటే వారు ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి ప్రమోషన్ విధానంలో రిటైరయ్యేవరకూ కొనసాగేందుకు ఆప్షన్ ఇవ్వవచ్చు. (2) 1.10.2000 నుండి 30.9.2004 లోగా రానప్పటికీ ఆ తరువాత తేదీలలో ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి ప్రమోషన్ వచ్చిన వారు అది తమకు ప్రయోజనకరం అని అనుకొంటే ఆ విధంగా వచ్చిన ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4 ప్రమోషన్‌ను వదులుకొని కొత్త ప్రమోషన్ విధానం ప్రకారం 1.10.2004న ప్రమోషన్ తీసుకోవచ్చు. ఈ విధంగా ముందుకు వెళ్ళటం వలన ప్రయోజనం లేదని అనుకొంటే 1.10.2004 తరువాత వచ్చిన ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి ప్రమోషన్‌ను కొత్త స్కీము ప్రకారం వచ్చిన మొదటి ప్రమోషన్‌గా పరిగణించి, ఆ తరువాత 7 సంవత్సరాలకు మరో ప్రమోషన్ కొత్త స్కీము ప్రకారం తీసుకోవచ్చు. |
| 10. | ఓటిబిపి ఒప్పందం జరిగిన 30.11.1983 తేది నుండి పాత ప్రమోషన్ విధానాలు పూర్తిగా రద్దయ్యాయి. దీనివలన చాలా మందికి నష్టం జరిగింది. | కొత్త ప్రమోషన్ విధానం ఒప్పందం 30.10.2008న జరిగింది. దీనిని బిఎస్ఎన్ఎల్ బోర్డు, ఆ తరువాత డిఓటి ఆమోదించాలి. ఆ తరువాత నోటిఫికేషన్ (ఆర్డర్సు) వస్తాయి. నోటిఫికేషన్ తేదీ వరకు ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి విధానం ప్రకారం ప్రమోషన్స్ వస్తాయి. అదే సందర్భంలో కొత్త ప్రమోషన్ విధానం ప్రకారం వచ్చే ప్రమోషన్స్ 1.10.2004 నుండి అమలులోకి వస్తాయి. ఉద్యోగి తనకి ఏది ప్రయోజనం అనుకొంటే దానికి ఆప్షన్ ఇవ్వవచ్చు. |
| 11. | గ్రేడ్-4ను ఎగ్జిక్యూటివ్‌గా గతంలో డిఓటి అంగీకరించగా దీనిని ఎన్ఎఫ్‌టిఇ రద్దు చేయించింది. దీనివలన గ్రేడ్-4కు తక్కువ, జెటిఓకి ఎక్కువ స్కేలు వచ్చింది. | ఇప్పుడు కొత్త ప్రమోషన్ విధానం ద్వారా ఎగ్జిక్యూటివ్ పే స్కేలుకు అవకాశాన్ని బిఎస్ఎన్ఎల్ఇయు సాధించింది. |
| 12. | ఎన్ఎఫ్‌టిఇ-ఎఫ్ఎన్‌టిఓ ఒప్పందం వలన జెఏ/ఎస్ఏ తదితర టెలికాం అక్కౌంట్స్ క్యాడర్‌ను వేస్టింగ్ క్యాడర్స్‌గా ప్రకటించి వారికి ప్రమోషన్ అవకాశాలు నిరాకరించ బడినాయి. | బిఎస్ఎన్ఎల్ఇయు సాధించిన ఈ నూతన ప్రమోషన్ ఒప్పందం వలన జెఏ/ఎస్ఏ తదితర టెలికాం అక్కౌంట్స్ క్యాడర్స్‌కు, ఇతర క్యాడర్స్‌కు వచ్చిన విధంగానే ప్రమోషన్ అవకాశాలు కల్పించ బడ్డాయి. |

## మేనేజిమెంటు, ఎన్ఎఫ్టిఇ - ఎఫ్ఎన్టిఓ సృష్టించిన ఆటంకాలు- వాటికి బిఎస్ఎన్ఎల్ఇయు సాధించిన పరిష్కారం

1. (ఎ) ఆనాడు గుర్తింపు యూనియన్‌గా ఎన్ఎఫ్టిఇ, దాని ఎలయన్స్ భాగస్వామిగా ఎఫ్ఎన్టిఓ ఉన్న సందర్భంలో ఆ రెండు యూనియన్ల నాయకులు 28.5.2003వ తేదీన జరిగిన నేషనల్ కౌన్సిల్ సమావేశంలో తదుపరి వేతన సవరణ జరిగే వరకూ ఓటిబిపి/బిసిఆర్ విధానం కొనసాగు తుందని ఒప్పందం చేసుకున్నారు. తదుపరి వేతన సవరణ ఏ ప్రభుత్వరంగ సంస్థలో కూడా ఇంతవరకూ జరుగలేదు. వేతన చర్చలు వెంటనే ప్రారంభమైనా ఒప్పందం 2009 ప్రారంభంలో జరగవచ్చు. కాబట్టి ఎన్ఎఫ్టిఇ-ఎఫ్ఎన్టిఓల ఈ కార్మిక వ్యతిరేక ఒప్పందాన్ని చూపించి, 1.1.2007లోగా కొత్త ప్రమోషన్ విధానం ప్రకారం ప్రమోషన్ ఇవ్వటం సాధ్యం కాదని మేనేజిమెంటు వాదించింది.

   (బి) ఇప్పుడున్న పే స్కేల్సు (నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కు) ఎన్-1 నుండి ఎన్ఇ-11 వరకు 11 మాత్రమే ఉన్నాయి. 11వ పే స్కేలు ఎన్-ఇ-11లో వున్న గ్రేడ్-4 ఉద్యోగులకు ప్రమోషన్ ఇచ్చేందుకు 12వ స్కేలు నాన్-ఎగ్జిక్యూటివ్ పే స్కేల్సులో లేదు. కాబట్టి వేతన సవరణ చర్చలు, వేతన ఒప్పందంలో 12వ పే స్కేలును సృష్టించి, ఆ తరువాత మాత్రమే, అనగా 1.1.2007 తరువాత మాత్రమే కొత్త ప్రమోషన్ విధానం ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వటం సాధ్యమవుతుందని మేనేజిమెంటు వాదించింది.

   ఈ వాదనలన్నీ అధిగమించి 1.10.2004 నుండి ప్రమోషన్ అమలు లోకి వచ్చే విధంగా కొత్త ప్రమోషన్ విధానాన్ని బిఎస్ఎన్ఎల్ ఇయు సాధించింది. ఇంతేగాక వేతన సవరణతో సంబంధం లేకుండానే ఎన్-12 స్కేలు 9200-250-13200ను బిఎస్ఎన్ఎల్ ఇయు సాధించింది. అయితే కంపెనీ లాభాలు భారీగా తగ్గినందున ఎరియర్స్ ఇవ్వలేమని మేనేజిమెంటు అన్నది. ఎరియర్స్ లేకుండా అయితేనే 1.10.2004 నుండి ప్రమోషన్ ఇస్తామని అన్నది. ఎన్ఎఫ్టిఇ, ఎఫ్ఎన్టిఓలు సృష్టించిన ఆటంకాలను, లాభం తగ్గిందనే పేరుతో మేనేజిమెంటు సృష్టించిన ఆటంకాలను అధిగమించేందుకు 1.4.2008కి ముందు ప్రమోషన్స్‌ను నోషనల్‌గా తీసుకునేందుకు 1.4.2008 నుండి పే ఫిక్సేషన్ బెనిఫిట్ చెల్లింపు అమలులోకి వచ్చేందుకు అంగీ కరించటం జరిగింది. (గమనిక: ఇది వేతన సవరణకు వర్తించదు. వేతన సవరణ 1.1.2007 నుండి ఖచ్చితంగా అమలులోకి వస్తుంది. ఎరియర్సు చెల్లింపు జరుగుతుంది.)

2. ఓటిబిపి/బిసిఆర్ ప్రమోషన్స్ సందర్భంగా 1.12.1998 నుండి ఇంక్రిమెంటు కలిపి పే ఫిక్సేషన్ చేసే ఎఫ్.ఆర్. 22(1)(ఎ)(1) కి బదులు ఇంక్రిమెంటు కలపకుండా పే ఫిక్సేషన్ చేసే ఎఫ్.ఆర్. 22(1)(ఎ)(2) విధానం ఎన్ఎఫ్ టిఇ-ఎఫ్ఎన్టిఓలు ఆనాడు చేసుకొన్న ఒప్పందం ఫలితంగా 1.12.1998 నుండి అమలులోకి వచ్చింది. దీనిని చూపించి నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కి టైంబౌండ్ ప్రమోషన్స్‌లో ఎఫ్.ఆర్. 22(1)(ఎ)(2) మాత్రమే అమలులో వున్నందున దానినే కొనసాగించాలని మేనేజి మెంటు వాదించింది.

   ఎన్ఎఫ్టిఇ, ఎఫ్ఎన్టిఓ మరియు మేనేజిమెంటు సృష్టించిన ఈ ఆటంకాలను అధిగమించి ప్రమోషన్స్‌లో ఎఫ్.ఆర్. 22(1)(ఎ)(1) పే ఫిక్సేషన్‌కు బిఎస్ఎన్ఎల్ ఇయు ఐక్యవేదిక సాధించింది.

3. కొత్త ప్రమోషన్ విధానంపై బిఎస్ఎన్ఎల్ఇయుతో ఒప్పందం చేసుకొంటే తాము 3.11.2008 నుండి సమ్మె చేస్తామని ఎన్ఎఫ్ టిఇ నాయకులు మేనేజిమెంటును హెచ్చరించారు. ప్రమో షన్స్‌లో ఉన్న బెనిఫిట్‌ను పోగొట్టిన ఎన్ఎఫ్టిఇ-ఎఫ్ఎన్టిఓ నాయకులు ఇప్పుడు ఉద్యోగులకు బాగా ప్రయోజనం కలిగించే కొత్త ప్రమోషన్ విధానం రాకుండా వుండేందుకు సమ్మెలు, పోరాటాలు చేస్తామనే పరిస్థితికి దిగజారారు.

   కొత్త ప్రమోషన్ విధానంకు అంగీకరించకపోతే సమ్మె చేస్తామని బిఎస్ఎన్ఎల్ఇయు ఐక్యవేదిక మేనేజిమెంటుకు తెలియజేసింది. ఉద్యోగులకు మంచి ప్రయోజనం లభించే కొత్త ప్రమోషన్ విధా నాన్ని సాధించింది.

**ముగింపు**

ఉద్యోగులకు ఇన్ని రకాలుగా హాని కలిగించిన/కలిగించేందుకు ప్రయత్నిస్తున్న ఎన్ఎఫ్‌టిఇ-ఎఫ్ఎన్‌టిఓ నాయకులు ఇప్పుడు వుద్యోగులకు అధిక ప్రయోజనం కలిగించే విధంగా బిఎస్ఎన్ఎల్ఇయు ఐక్యవేదిక సాధించిన కొత్త ప్రమోషన్ విధానానికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారు. తామైతే బ్రహ్మాండంగా ఐదు ప్రమోషన్లు సాధిస్తామని మోసపూరిత ప్రచారం చేస్తున్నారు. కానీ తదుపరి వేతన సవరణ వరకూ అనగా 2009 వరకూ ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి విధానం కొనసాగాలని 2003లో ఒప్పందం చేసుకొన్న వీరు ఒకవేళ గుర్తింపు యూనియన్‌గా వున్నా 2009 తరువాత సర్వీసును మాత్రమే లెక్కించి ఆ తరువాత 4 ఏళ్ళకు ప్రమోషన్ తెచ్చినా 2013లోనే (అనగా అత్యధికులు రిటైరైన తరువాతనే) మొదటి ప్రమోషన్ తేగలిగేవారు. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు చాలా విజ్ఞతతో వ్యవహరించి గత రెండు వెరిఫికేషన్లలో ఎన్ఎఫ్‌టిఇని ఓడించి ఈ ప్రమాదాన్ని నివారించారు. అఖండ మెజారిటీతో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఐక్యవేదికను గెలిపించి 1.10.2004 నుండి కొత్త ప్రమోషన్ విధానం ప్రకారం ప్రమోషన్ లభించే ఒప్పందాన్ని సాధించుకున్నారు. ఇందుకు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరినీ అభినందిస్తున్నాము.

కార్మికవర్గ విశాల ఐక్య పోరాటాలలో పాల్గొని ప్రభుత్వ కార్మికవ్యతిరేక విధానాలను, ప్రైవేటీకరణ విధానాలను త్రిప్పికొట్టాలనే ఆశయం ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓలకు లేదు. ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగానూ, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల వేతన సవరణ త్వరగా జరగాలనే డిమాండ్ కోసమూ 20.8.2008న జరిగిన సార్వత్రిక సమ్మెలో పాల్గొనే విషయంలో ఎన్ఎఫ్‌టిఇ అనేకచోట్ల కలిసి రాలేదు. ఎఫ్ఎన్‌టిఓ ఈ సమ్మెని వ్యతిరేకించింది. కార్మికవర్గ ఐక్యపోరాటాలలో పాల్గొనాలనే చిత్తశుద్ధిలేని నాయకులు, ఐక్య పోరాటాలకు కార్మికులను దూరంగా ఉంచాలని నిరంతరం ప్రయత్నించే నాయకులు కార్మిక ప్రయోజనాలు సాధించలేరు. కార్మికులకు హాని మాత్రమే చేయగలరు. ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓల చరిత్ర దీనినే రుజువు చేసింది.

ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓల దుష్ప్రచారానికి కార్మికులెవరూ మోసపోరని, 21.1.2009న జరిగే 4వ వెరిఫికేషన్‌లో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఐక్యవేదికకి అఖండ విజయాన్ని చేకూరుస్తారని దృఢంగా విశ్వసిస్తున్నాము.

బిఎస్ఎన్ఎల్ పరిరక్షణకు, మంచి వేతన ఒప్పందం సాధించేందుకు, మరిన్ని డిమాండ్స్ సాధించేందుకు బిఎస్ఎన్ఎల్ఇయు ఐక్యవేదికకి మద్దతునివ్వాలని ఉద్యోగులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

మంచి ప్రమోషన్ విధానాన్ని అనేక ఆటంకాలు అధిగమించి సాధించిన సందర్భంగా ఉద్యోగులందరికీ అభినందనలు తెలియ జేస్తున్నాము.

అభినందనలతో

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**

**ఆంధ్రప్రదేశ్ సర్కిల్**

**BSNLEU**